బీసీలకు రాజ్యాంగ హక్కులు కల్పించాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

కాచిగూడ, జూన్ 12 : బీసీలకు రాజ్యాంగ హక్కులను కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, ఉద్యోగులకు ప్రమోషన్లల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలన్నారు.

రైల్లో దొంగతనం..

కాచిగూడ, జూన్ 12 : అంబేద్కర్ నగర్ రైల్లో దొంగతనం జరిగింది. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లికి చెందిన సావిత్రి 9న కుటుంబ సభ్యులతో కలిసి అంబేద్కర్‌నగర్ రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్యలో బోపాల్ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆమె బ్యాగులోని 3 తులాల బంగారు ఆభరణాలు, 2 సెల్‌ఫోన్లను దొంగిలించారు. బుధవారం ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, విచారణ నిమిత్తం భోపాల్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలి చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ బీజీ ప్రసాద్‌రావు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

గోల్నాక లంక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జూన్ 12 : ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం గోల్నాక డివిజన్ తులసీరాం నగర్ లంక ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, బి.పద్మావెంకట్ రెడ్డి, వై.అమృత, డిప్యూటీ ఈవో విజయలక్ష్మితో కలసి 1 నుంచి 10వ తరగతి విద్యార్థుల వరకు ఉచిత పాఠ్య పుస్తకాలను ఎమ్మెల్యే అందజేశారు. ఒక్కొక్కరికీ రెండు జతల యూనిఫామ్ అందేలా.. చూస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఐవోఎస్ నిజాముద్దీన్, యూసీడీ అధికారి రజిత, హెచ్ఎం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాచిగూడ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు బాధ్యతగా కృషి చేయాలని కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు. బుధవారం కాచిగూడ ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య, నోట్ పుస్తకాలు, స్కూల్ డ్రెస్ అందజేశారు. కార్యక్రమంలో రమేశ్‌యాదవ్, ఉపేంద్ర, హెడ్‌మాస్టర్ విజయలక్ష్మి, మంగారెడ్డి, సుల్తానా, స్నేహలత, వీరేశ్, సునీతరావు, ఈశ్వర్‌రెడ్డి, సుభాష్ పటేల్, సంతోష్, క్షీర్‌సాగర్, బల్వీర్,సూరి, రవియాదవ్ పాల్గొన్నారు.

కవాడిగూడ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కవాడిగూడ కార్పొరేటర్ గోడ్చల రచనశ్రీ, ముషీరాబాద్ విద్యామండలి డిప్యూటీ ఈఓ చిరంజీవి అన్నారు. డివిజన్‌లోని చిత్రాల నర్సింహులు ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట నిర్వహించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాం, బ్యాగ్‌లు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం ఉన్న క్వాలీఫైడ్ టీచర్స్ ఉంటారని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ముషీరాబాద్ విద్యామండలి డిప్యూటీ ఐఓఎస్ జయలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు జి. మీనాకుమారి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మేడె దేవదాస్, బీజేపీ రాష్ట్ర నాయకుడు జి. వెంకటేశ్, కవాడిగూడ డివిజన్ బీ జేపీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్ గంగపుత్ర, కేశవరాజు, నాయకులు బొల్ల రమేశ్ బాబు, శివరాజ్, తొలుపునూరి రమేశ్ గౌడ్, ప్రేమ్‌కుమార్, అనిల్ కుమార్, జాతీయ యువజన పురస్కార గ్రహీత పానుగంటి మహేశ్ కుమార్, అరైజ్ ఫౌండేషన్ ప్రతినిధి నీలకంఠ పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్

బడిబాట ప్రారంభం

లంగర్‌హౌస్ డివిజన్‌లో బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు యూనిఫాం, నోట్‌బుక్కులు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఐఓఎస్ మక్బూల్, డీపీవో లలిత కుమారి, ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి వజీ ఉజ్జమా సిద్ధికీ, నాయకులు శివశంకర్, రేణుక, సునంద, శారద, విజయ్ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

అహ్మద్‌నగర్, ఆసిఫ్‌నగర్, రెడ్‌హిల్స్ డివిజన్ల బడిబాట కార్యక్రమాన్ని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్కులు, యూనిఫాం అందజేశారు.- మెహిదీపట్నం

పుస్తకాలు, యూనిఫాంలతో విద్యార్థులు

పాఠశాలలు పునఃప్రారంభం

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత

అంబర్‌పేట, జూన్ 12 : వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బుధవారం పునఃప్రారంభమయ్యాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం పాఠ్య, నోటు పుస్తకాలు, యూనిఫాం అందించింది. అంబర్‌పేట నియోజకవర్గంలోని 25 ప్రాథమిక, 9 ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలను ఇచ్చారు. హైస్కూల్ విద్యార్థులకు మాత్రం అదనంగా నోటు పుస్తకాలను అధికారులు అందజేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వం చెప్పింది. బడులు తెరుచుకునే లోపు ఈ పనులు పూర్తి చేయాలని ఆదేశించింది. కానీ అంబర్‌పేటలో కొన్ని పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తి చేశారు.

మొదటి రోజు బ్రేక్‌ఫాస్ట్ ఇవ్వలేదు

మొదటిరోజు అందరు విద్యార్థులు హాజరు కాలేదు. హైస్కూల్ విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మొదటి రోజు ఇవ్వలేదు. మధ్యాహ్నం భోజనం యథావిధిగా అందించారు. గోల్నాక తులసీరాంనగర్ (లంక)లోని ప్రభుత్వ ఆజాంపుర వన్ హైస్కూల్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్లు దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, ఈ.విజయ్‌కుమార్ గౌడ్, బి.పద్మవెంకటరెడ్డి, వై.అమృత, డిప్యూటీ ఈవో విజయలక్ష్మి, డిప్యూటీ ఐఓఎస్ నిజాముద్దీన్, డీపీవో రజిత, ఏఏపీసీ చైర్‌పర్సన్ నిర్మలా వసంతతో కలిసి పాఠ్య, నోటు పుస్తకాలు, యూనిఫారాలను అందజేశారు. కార్పొరేటర్లు వారి డివిజన్లలోని ప్రభుత్వ పాఠశాలల్లో అక్కడి ఉపాధ్యాయులతో పాఠ్యపుస్తకాలు అందజేశారు.

పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరం పునః ప్రారంభం సందర్భంగా బుధవారం కోఠిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు పుస్తకాలు, యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో గన్‌ఫౌండ్రీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రమోహన్ యాదవ్, నాయకులు నర్సింగ్‌రావు, రవీందర్ చారి, శంకర్, శీలం సరస్వతి, ఆర్ఏ వినోద్‌కుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ సంగీత టిల్లు, ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వర్లు, టీచర్లు లలిత, టి.లక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్

విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, డిప్యూటీ ఈవో విజయలక్ష్మి

పాఠ్య పుస్తకాలు, బ్యాగ్‌లు, స్కూల్ యూనిఫాంలు అందజేస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ, డిప్యూటీ ఈఓ చిరంజీవి

గన్‌ఫౌండ్రి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాశ్ భీష్వ చాదర్‌ఘాట్ ప్రభుత్వ హై స్కూల్, సుల్తాన్‌బజార్ గవర్నమెంట్ హై స్కూల్, నయాబజార్ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేశారు. డాక్టర్ సురేఖ ఓం ప్రకాశ్ భీష్వ మాట్లాడుతూ.. పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో అధికారులు విద్యార్థులకు ఉచితంగా అందించేందుకు గాను పుస్తకాలు, యూనిఫాంలను సిద్ధం చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. - అబిడ్స్

సీతారాంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గోషామహల్ కార్పొరేటర్ లాల్‌సింగ్ పాల్గొని ,విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేశారు. - అబిడ్స్

ఫీజు నియంత్రణ చట్టం అమలుచేయాలి

కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి. మహేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యూకేషన్ కార్యాలయంలో అడిషనల్ డీజీ లింగయ్యకు వినతిపత్రం అందజేసినట్లు బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీ చేయలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అయినా విద్యా శాఖకు మంత్రిని కేటాయించకపోవడం శోచనీయమన్నారు. విద్యా శాఖకు మంత్రిని కేటాయించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి కే. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గౌతమ్ సాయికృష్ణ పాల్గొన్నారు.

-కవాడిగూడ

నాంపల్లిలోని ఎంజీఎం గవర్నమెంట్ గర్ల్స్ స్కూల్‌లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంను జాంబాగ్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ అందజేశారు. హెచ్ఎం విజయలక్ష్మి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, అమర్‌సింగ్, సుధీర్, మమతా జైస్వాల్ పాల్గొన్నారు.

- అబిడ్స్

సంప్రదాయాలకు.. అనుగుణంగా విద్యాబోధన

సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా విద్యాబోధన అందిస్తున్నట్లు జియాగూడ విద్యశ్రీ హైస్కూల్ డైరెక్టర్ శ్యామ్ వెరా, కరస్పాండెంట్ సునీతా శ్యామ్‌వెరా పేర్కొన్నారు. బుధవారం 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో వారు సరస్వతి మాత పూజ, పదో తరగతిలో గ్రేడ్ , క్రీడలు, యోగాలో విజయం సాధించిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో జియాగూడ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, పూర్వ విద్యార్థి సి.బాబు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

జీహెచ్ఎంసీలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటు పడ్తామని మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆదిల్ షరీఫ్ పేర్కొన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వివరిస్తామన్నారు. జీహెచ్ఎంసీ వివిధ సర్కిళ్ల ఉద్యోగ సంఘాల నాయకులు కృపానందం, ఏవీఎస్ గాంధీ, కె. శ్రీనివాస్, జి. శివకుమార్, వెంకటేశ్, మహ్మద్ యూసుఫ్ సిద్దిఖిలతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై చర్చించారు.

కార్యక్రమంలో కె .శివకుమార్, కె. రమేష్, గోవింద్, సత్యనారాయణ, ఖాజా పాషా, సయ్యద్ ఇస్లాముద్దీన్ పాల్గొన్నారు.

- అబిడ్స్

కృతజ్ఞతలు..



వాటర్ వర్క్స్ ఎండీ సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతన్న నారాయణ

చిక్కడపల్లి, జూన్ 12 : వాటర్‌వర్క్స్‌లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల 5 తేదీలోపు వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకున్న ఎండీ సుదర్శన్‌రెడ్డికి ఔట్ సోర్సింగ్ యూనియన్ అధ్యక్షుడు, బీఆర్టీయూ నాయకుడు పి.నారాయణ బృందం కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఎండీ కలిసి పి.నారాయణ ధన్యవాదాలు తెలిపిన అనంతరం మాట్లాడుతూ.. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మొదటి వారంలో జీతాలు రాలేదని తెలిపారు.అనేక సంవత్సరాలు నుంచి సమయానికి జీతాలు రాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమస్య పరిష్కారంతో అందరూ సంతోషిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, కుమార్, బాలసుంర రాజు, వీరస్వామి, బాలాజీ, యాదగిరి, శ్యామ్, రాజు, సుగంద్ రెడ్డి,రమేశ్ పాల్గొన్నారు.

అబిడ్స్ సర్కిల్‌లో ఆర్టీసీ నూతన బస్ స్టాప్ ఏర్పాటు విషయమై ఆర్టీసీ, ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్ పర్యటించారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ పర్యటించి అధికారులకు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జాఫర్ ఖాన్ పాల్గొన్నారు.

– అబిడ్స్

దోమలగూడ అడ్వకేట్ కాలనీలోని శ్రీ బాలత్రిపుర సుందరి దేవి ఆలయంలో అమ్మవారి పున:ప్రతిష్ఠాపన సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ టి. రవీందర్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ భక్తులు, పేదలకు అన్నదానం చేశారు.

- కవాడిగూడ

రాధక్క మృతికి సంతాపం

గోదావరి లోయ ప్రతిఘటనోద్యమ సీనియర్, సీపీఐ(ఎంఎల్) సీనియర్ నాయకురాలు రాధక్క భౌతికకాయంపై ఎర్ర జెండా కప్పి పలు సంఘాల నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. సీసీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రాష్ట్ర నాయకులు గోపన్న, నగర కార్యదర్శి విజయ్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్లేళ్లి కృష్ణ, రాష్ట్ర నాయకులు నున్న అప్పారావు, పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు సరళ, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మొగలి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాంబ, సహాయ కార్యదర్శి మిశ్రన్ సుల్తానా, రాష్ట్ర నాయకులు రంజిత్, సుమన్, విజయ్ తదితరులు నివాళులర్పించారు.

- అంబర్‌పేట

మానసిక చికిత్సాలయంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మానసిక చికిత్సాలయంలో విధులు నిర్వహిస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ నాల్గవ తరగతి కేంద్ర సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం వారు సూపరింటెండెంట్ ఉమాశంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అటెండర్ నుంచి జూనియర్ అసిస్టెంట్ పదోన్నతులు, ఇంక్రిమెంట్ల సమస్యలు పరిష్కరించాలని సూపరింటెండెంట్ దృష్టికి తీసుకువచ్చారు. సూపరింటెండెంట్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్

వేర్వేరు చోట్ల..నలుగురు అదృశ్యం

లారీ క్లీనర్ నాగు (ఫైల్)

సుల్తాన్‌బజార్, జూన్ 12 : లారీక్లీనర్ అదృశ్యమైన ఘటన అఫ్జల్‌గంజ్ పీఎస్ పరిధిలో బుధవారం చోటు చేసుకున్నది. ఏఎస్ఐ బి.కిషన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ, ఈస్ట్ గోదావరి, కొత్తూరుకు చెందిన నూకిరెడ్డి నాగు లారీ క్లీనర్. గత నెల 19న బేగంబజార్‌లోని కోల్సావాడిలో అన్‌లోడింగ్ కోసం లారీ (ఏపీ 05 టీయూ 4959) డ్రైవర్ వై.శ్రీనివాస్‌రావుతో కలిసి మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో వచ్చాడు. మాలి భవన్ సమీపంలో ఇద్దరూ నిద్ర పోయారు. సాయంత్రం 4 గంటలకు నిద్ర లేచిన డ్రైవర్ శ్రీనివాస్‌రావుకు క్లీనర్ నాగు కనిపించలేదు. మద్యానికి బానిసైన నాగు గతంలో కూడా వెళ్లి తిరిగి వచ్చేవాడని 20 రోజులు దాటుతున్నా రాకపోవడంతో శ్రీనివాస్‌రావు అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

హాస్టల్ నుంచి వెళ్లిన వ్యక్తి ..

శ్యామ్ (ఫైల్)

హాస్టల్ నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన సుల్తాన్ బజార్ పీఎస్ పరిధిలో బుధవారం వెలుగు చూసింది. ఎస్ఐ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. అదిలాబాద్ కోటపల్లె మండలం, కొల్లూరుకు చెందిన కోరళ్ల శ్యామ్.. అబిడ్స్‌లోని ముత్తూట్ ఫైనాన్స్‌లో ఫీల్డ్ అండ్ టెలికాలర్‌గా పని చేస్తూ జాంబాగ్‌లోని ఎస్సీ హాస్టల్‌లో ఉంటున్నాడు. 7వ తేదీ ఉదయం 11 : 30 గంటల ప్రాంతంలో హాస్టల్‌లో సమాచారం ఇవ్వకుండా వెళ్లి.. తిరిగి రాలేదు. తల్లిదండ్రులు, బంధువులు ,స్నేహితుల వద్దకు వెళ్లకపోవడంతో బంధువులు సుల్తాన్ బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఫొటో లోని వ్యక్తి తెలిస్తే 8712660512 / 8712661264 లో సమాచారం అందించాలని కోరారు.

చిత్తు కాగితాలు ఏరడానికి వెళ్లి.. ఇద్దరు మహిళలు..

గోల్నాక, జూన్ 12 : చిత్తు కాగితాలు ఏరడానికి వెళ్లిన ఇద్దరు మహిళలు అదృశ్యమైన ఘటన అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్‌అంబర్‌పేట బతుకమ్మకుంటకు చెందిన వెంకటేశ్ భార్య శోభ, అదే ప్రాంతానికి చెందిన ప్రభాస్ భార్య కుమారి...చిత్తు కాగితాలు ఏరుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. కాగా బుధవారం ఉదయం కాగితాలు ఏరడానికని వెళ్లి ఇప్పటికీ తిరిగి రాలేదు. తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో బాధితురాళ్ల కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

శోభ (ఫైల్)

కుమారి (ఫైల్)

BEFORE THE HONOURABLE DEPUTY BY REGISTRAR OF CHITS/ ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR.
ARB CLAIM PETN. NO: 144 OF 2024

BETWEEN:

M/s.Shriram Chits (India) Private Limited., Mahaboobnagar Branch, ...Disputant

1. Talla Anuradha W/o Talla Yadagiri, Aged: 63 Years, Occ: Rental Income R/o H.No:1-3-176/35/22/A/13/4, Bhagyalaxmi colony, Kavadiguda, Gandhinagar, Musheerabad. PIN:500080.
2. Talla Sachin S/o Talla Yadagiri Aged: 32 Years, Occ: Business (Contractor) R/o H.No: 1-3-176/35/22/A/13/4, Bhagyalaxmi colony, Kavadiguda, Gandhinagar, Musheerabad. PIN:500080.
3. Alegani Ramesh Goud S/o Rama chandraiah Aged: 62 Years, Occ: Bar & Restaurant R/o H.No:2-121/2, Engineers Enclave colony, Opp: R.S Brothers, Chandanagar, KV Ranga Reddy. PIN: 500050.
4. Talla Sandeep S/o Talla Yadagiri Aged: 34 Years, Occ: Construction Activities R/o H.No:1-3-176/35/22/A/13/4, Bhagyalaxmi colony, Kavadiguda, Gandhinagar, Musheerabad. PIN:500080.
5. Talla Yadagiri S/o Talla Dattaiah Aged: 70 Years, Occ: Constructions, R/o H.No: 2-121/2, Engineers Enclave colony, Opp: R.S Brothers, Chandanagar, KV Ranga Reddy. PIN:500050. **...Opponent.**

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 2,22,000-00 (Two lakh twenty two thousand only)** and the same is posted to **Date: 29-06-2024** for your appearance before the office of Deputy Registrar of Chits / Arbitrator, Mahaboobnagar District, H.No.7-5-108/2/A, Venkateshwara Colony, 2nd Floor, Mahaboobnagar, at: District Registration Office.. at 12-00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the case will be disposed on its merits as exparte.

(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)

S. Malla Reddy
Advocate